## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

సంపుటి : 03 సంచిక : 141 ఎడిటర్ : వేణు గోపాల్ రెడ్డి పేజిలు : 08, వెల రూ. 2రూ/ శనివారం - 21 - డిసెంబర్- 2024


## హర్యానా మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా ఇకలేరు

కార్డియాక్ అరెస్ట్ తో కన్నుమూసిన చౌతాలా

ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అధినేత

హర్యానాకు ఐదుసార్లు సీఎంగా సేవలందించిన లీడర్



హర్యానా మాజీ ముఖ్యమంత్రి, ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అధినేత (ఐఎన్ఎల్ డీ) చీఫ్ ఓం ప్రకాశ్ చౌతాలా మిగతా 2లో

## ఒకే ఒక్క రోజు 8.30 లక్షల మంది మృత్యువాత

జనవరి 23, 1556న చైనాను కుదిపేసిన తీవ్ర భూకంపం

కొండలుగా మారిపోయిన మైదాన ప్రాంతాలు

భూమిపై భారీగా పగుళ్లు.. వరదల ప్రవాహం




ఒకే ఒక్క రోజు.. ఒకే ప్రకృతి విపత్తు ప్రభావంతో ఏకంగా మిగతా 2లో

## పెట్రోల్ పంప్ ముందు యాక్సిడెంట్.. భారీగా ఎగసిపడ్డ మంటలు.. ఐదుగురి మృతి



జైపూర్ లో ఘోర ప్రమాదం.. 35 మందికి గాయాలు

పార్క్ చేసిన సీఎన్ జీ ట్యాంకర్ ను ఢీ కొట్టిన ట్రక్కు

మృతుల సంఖ్య ఎక్కువే ఉండొచ్చని అధికారుల వెల్లడి

పెట్రోల్ బంక్ పక్కన పార్క్ చేసిన ట్యాంకర్ ను అదుపుతప్పిన ట్రక్కు ఒకటి ఢీ కొట్టింది. దీంతో ఆ గ్యాస్ ట్యాంకర్ పేలి మంటలు ఎగసిపడ్డాయి. మిగతా 2లో

## కేటీఆర్‌పై పెట్టింది ఒక చిల్లర కేసు



- ప్రజలకు ఇచ్చిన హామీలను మరిపించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై తప్పుడు కేసు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్‌రెడ్డి ఆరోపించారు.
- తమ నాయకులపై తప్పుడు కేసులు పెట్టేందుకు ఎన్నో ఎంక్వయిరీలు చేయించారని, అయినా కొండను తవ్వి కనీసం ఎలుకను కూడా పట్టలేదని విమర్శించారు.
- కేటీఆర్‌పై ఒక చిల్లర కేసు పెట్టారని, తప్పు చేసినట్లయితే శాసనసభలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్: ప్రజలకు ఇచ్చిన హామీలను మరిపించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై తప్పుడు కేసు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్‌రెడ్డి ఆరోపించారు. మిగతా 2లో

## ధరణి గురించి కేసీఆర్ ఎన్నో గొప్పలు చెప్పారు

రహస్యంగా ఉండాల్సిన ఆ విషయం దేశం దాటింది..

తెలంగాణ అసెంబ్లీ లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సహనం కోల్పోయి స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల దారుణంగా వ్యవహరించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

అమర్యాదగా ప్రవర్తించి సభాపతిపైనే పేపర్లు విసిరారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రతిపక్షం వ్యవహార శైలి, ధరణి పోర్టల్‌పై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనపై దారుణంగా ప్రవర్తించినా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాత్రం సహనాన్ని ప్రదర్శించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

ప్రతిపక్షం అహంభావంతో వ్యవహరిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

భూ పోరాటంలో దొడ్డి కొమురయ్య ప్రాణాలు సైతం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేదే భూమని, పేదల భూములు పరిరక్షించేందుకే పటేల్, పట్వారీ వ్యవస్థలను సైతం రద్దు చేశారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సహనం కోల్పోయి స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల దారుణంగా వ్యవహరించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అమర్యాదగా ప్రవర్తించి



సభాపతిపైనే పేపర్లు విసిరారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసగించారు. ప్రతిపక్షం వ్యవహార శైలి, ధరణి పోర్టల్‌పై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనపై దారుణంగా ప్రవర్తించినా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాత్రం సహనాన్ని ప్రదర్శించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షం అహంభావంతో వ్యవహరిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రతి సమస్య భూమితో ముడిపడి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మల్లు స్వరాజ్యం వంటివారు భూపోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. భూ పోరాటంలో దొడ్డి కొమురయ్య ప్రాణాలు సైతం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేదే భూమని, పేదల భూములు పరిరక్షించేందుకే పటేల్, పట్వారీ వ్యవస్థలను మిగతా 2లో

## హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో వారు బలి




- మాజీ మంత్రి కేటీఆర్‌పై ఈ ఫార్ములా కేసు సక్రమమే అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.
- ఫార్ములా ఈ కారు రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమన్నారు.

హైదరాబాద్, : మాజీ మంత్రి కేటీఆర్‌పై ఈ ఫార్ములా కేసు సక్రమమే అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ఫార్ములా ఈ కారు రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమన్నారు. అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నా... కడిగిన ముత్యమంటూ కేటీఆర్ తనకు తానే సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వం పంపిన ఆధారాలపై గవర్నర్ న్యాయసలహా తీసుకొని కేసుకు మిగతా 2లో

## ఖర్గేను, నన్ను తోసేశారు

**లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ ఆగ్రహం**

బీజేపీ ఎంపీలు కర్రలు చేతబట్టి సభలోకి వెళ్లకుండా మమ్మల్ని అడ్డుకున్నారు

అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు బీజేపీ యత్నం

బీజేపీ, ఆరెస్సెస్ ఆలోచనాసరళి ఎప్పుడూ రాజ్యాంగానికి, అంబేడ్కర్‌కు వ్యతిరేకం

షా క్షమాపణ, రాజీనామాకు డిమాండ్

నన్ను నెట్టారు.. బ్యాలెన్స్ తప్పి కిందపడ్డా

రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే

దేశవ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరిక



న్యూఢిల్లీ, : అంబేడ్కర్‌పై అమిత్‌షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని.. పార్లమెంటులో చోటుచేసుకున్న ఘటనలు అందులో భాగమేనని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఢిల్లీలోని కాంగ్రెస్ మిగతా 2లో

## సహజీవనం, స్వలింగ వివాహాలపై నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు



ఇవి రెండూ సమాజ విధ్వంసానికి కారణమవుతాయన్న గడ్కరీ

ఇవి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఒక పురుషుడికి ఇద్దరు భార్యలను అనుమతించాల్సి వస్తుందని వ్యాఖ్య

పిల్లల్ని కనడం, వారిని సక్రమంగా పెంచడం తల్లిదండ్రుల విధి అన్న గడ్కరీ

సహజీవనాలు, స్వలింగ వివాహాలపై కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రెండూ తప్పుడు పద్ధతులని పేర్కొన్న మంత్రి.. వీటి వల్ల సమాజం మిగతా 2లో

## బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు

అసెంబ్లీలో ఫార్ములా రేస్‌పై చర్చకు బీఆర్ఎస్ పట్టు..

సభను వాయిదా వేసిన స్పీకర్

కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేసి బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు.

అసెంబ్లీ నడిచే సమయంలో ఒక ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారని చెప్పారు.

ఆటో కార్మికుల అరెస్టుపై హరీష్ రావు ఫైర్

హైదరాబాద్: కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేసి బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



విమర్శించారు. అసెంబ్లీ నడిచే సమయంలో ఒక ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారని చెప్పారు. ఫార్ములా–ఈ కార్ రేస్ అంశంలో స్పీకర్ చాంబర్‌లో కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఫార్ములా–ఈ కార్ రేస్ అంశంలో రకరకాల లీకులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మిగతా 2లో

## అంబేద్కర్ వల్లే మోదీ, అమిత్ షాకు పదవులు



- కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు.
- ఇదే సమయంలో అంబేద్కర్ రాజ్యాంగం వేరు.. భగవంతుడు వేరు అన్న విషయం అమిత్ షా గుర్తించాలి అంటూ కామెంట్స్ చేశారు.
- అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించిన విధానంపై రాహుల్ గాంధీ గళం విప్పారు.

హైదరాబాద్: కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు మిగతా 2లో

## ముఖ్యమంత్రా.. మంత్రులా.. తప్పుదోవ పట్టిస్తోందెవరు?

ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో అణా పైసా అవినీతి లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు.

భయపడటం లేదు.. విధానపరమైన నిర్ణయాన్ని మాత్రమే తీసుకున్నా: కేటీఆర్

ఈ-కార్ రేసింగ్ లో పైసా అవినీతి కూడా జరగలేదన్న కేటీఆర్

"మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలతో నాపై నమోదైన కేసులో అవినీతి లేదని తేలింది.

కేసు నమోదు చేసే హక్కు ఏసీబీకి లేదని వ్యాఖ్య

ఫార్ములా–ఈ రేస్ కేసులో అణాపైసా అవినీతి లేదు

హైదరాబాద్: ఫార్ములా ఈ–రేసు వ్యవహారంలో అణా పైసా అవినీతి లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో



ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు."మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలతో నాపై నమోదైన కేసులో అవినీతి లేదని తేలింది. ఆయనే అవినీతి జరగలేదన్నారు. ప్రభుత్వం కేసుపై ముందుకు వెళ్తే న్యాయపరంగా ఎదుర్కొంటాం. హెచ్ఎండీఏలో చేసే ప్రతి పనికి ప్రభుత్వం అనుమతి అవసరం లేదు. మిగతా 2లో

## ఈ కేసుతో బీజేపీకి ఏం సంబంధం



- మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వేంకటరమణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- కేటీఆర్ తప్పు చేయకుంటే భయమెందుకు అని ప్రశ్నించారు.

హైదరాబాద్, : మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కామారెడ్డి ఎమ్మెల్యే మిగతా 2లో



## ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి దిశ నిర్దేశం అందించిన జిల్లా వ్యవసాయ అధికారి - చంద్రనాయక్

రాయచోటి– జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్,20అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లో అయిదు రోజుల శిక్షణ కార్యక్రమాలకు బ్యాచ్ కి 50 మంది చెప్పున 100 మందికి రెండు బ్యాచ్ లతో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు,ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ దిశ నిర్దేశం అందించారు, జిల్లా లో వున్న అన్ని మండలాల్లో వున్న కేడర్ లకి ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో వున్న మోడల్స్ ను మండల వారీగా వున్న రైతులు, ఎకరాలు పంటల వారీగా సమీక్షించి జరుగుతున్న కార్యక్రమాల పై దిశ నిర్దేశం అందించారు జిల్లా లో వున్న బీడు భూముల వాటి కై చేయవలచిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను, మోడల్స్ పై సమీక్షించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ కన్సల్టెంట్ సురేంద్ర రెడ్డి, జిల్లా ప్రకృతి వ్యవసాయ పథక మేనేజర్ ప్రవీణ్, డిపి ఏం యు సిబ్బంది 30 మండల నుంచి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

## తిరుమలలో అన్నమయ్య ఇల్లు నిర్మాణం , అన్నమయ్య, హనుమంతుని, విగ్రహల ఏర్పాటు చేయాలి



లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ డిసెంబర్ 20 తిరుమల తిరుపతి దేవస్థానములు శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గతంలో కూల్చి వేసిన అన్నమయ్య ఇల్లు ను ప్రస్తుతం పునః ప్రతిష్ఠించి, అన్నమయ్య విగ్రహం, హనుమంతుని విగ్రహం ఏర్పాటు చేయాలని తిరుపతి అన్నమయ్య కళాక్షేత్రం అన్నమయ్య జిల్లా నాయకులు రంగస్థల కళాకారుడు తుమ్మల హరినాథ్ ప్రభుత్వాన్ని కోరారు . శుక్రవారం లక్కిరెడ్డిపల్లి లోని శ్రీకృష్ణదేవాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తిరుమల లో నిత్యం జరుగుతున్న హరినామ సంకీర్తనలకు అనుమతినిచ్చిన విధంగా రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలలోనూ,తిరుపతిలోని ప్రముఖ అనుబంధ దేవాలయాలలో కూడా అఖండ హరినామ సంకీర్తనలు గానం చేసే విధంగా భజన బృందాలకు అనుమతినివ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.. ప్రముఖ దేవాలయాలలో భజన చేసిన బృందాలకు రానుపోను చార్జీలు అందించాలని, వసతిని కల్పించాలని,భజన నేర్పే గురువులకు ప్రతినెలా గౌరవ వేతనం 10వేలు ఇవ్వాలని కోరారు. ఈనెల 24న తిరుమలలోని తిరుమల తిరుపతి దేవస్థానములు పరిపాలనా భవనం నందు పాలకమండలి సమావేశం జరుగుతుందని ఈ పాలకమండలి కమిటీ సమావేశంలో టిటిడి చైర్మన్ పి ఆర్ నాయుడు, టిటిడి ఈ ఓ జె. శ్యామల రావులు పెద్దమనసు చేసుకొని భజనలు చేయుటకు అనుమతి ఇచ్చి,కళాకారులకు తగిన న్యాయం చేసే విధంగా పాలకమండలి సమావేశంలో నిర్ణయ తీసుకోవాలని హిందూ ధర్మాన్ని పరిరక్షించి భక్తిని పెంపొందింకాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ సమావేశంలో కళాకారులు హార్మోనిస్ట్ మహాదేవ , బాబు, రాము, భజన గురువులు ఆది నారాయణ ,రామానుజులు, భాస్కర, జలంధర్,నారాయణమ్మ,చంద్రకళ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.




## పోలీస్ కానిస్టేబుల్ బెదిరించడంతో పురుగుల మందు తాగిన యువకుడు.

రాయచోటి అర్బన్ – జనసముద్రం డైలీ న్యూస్, డిసెంబర్,20రాయచోటి అర్బన్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ఓ పోలీస్ కానిస్టేబుల్,మాధవరం కంచరపల్లి కి చెందిన యువకుడిని ఇంటికి వెళ్లి బెదిరించడంతో,పురుగుల మందు తాగిన యువకుడు...సదరు పోలీస్ కానిస్టేబుల్ ఒక బయటి పంచాయతీ విషయమై,యువకుడిని బెదిరించినట్టు సమాచారం...యువకుడ్ని బట్టు వీధిలోని నారాయణరెడ్డి ఆసుపత్రి నందు చేర్పించగా, యువకుడి పరిస్థితి విషమం కావడంతో తిరుపతి సిమ్స్ ఆసుపత్రి నందు, చేర్పించినట్లు సమాచారం...ఈ విషయంపై జిల్లా పోలీసు అధికారి సీరియస్ గా ఉన్నట్లు సమాచారం.



## మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించండి : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, మాచర్ల, వెల్దుర్తి, డిసెంబర్ 20.పల్నాడు జిల్లాలోనే మాచర్ల నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం అని గత ప్రభుత్వం అభివృద్ధికి తిలోదకాలు వదిలి, అరాచకాలకు ఆజ్యం పోసిందని అలాంటి మాచర్లను ప్రత్యేక దృష్టితో చూడాలని, అలాగే పల్నాడు ప్రాంత వాసుల దశాబ్దాల కల అయిన వరికపూడిసెల ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించి సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలని వెలగపూడిలోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కలిసి నివేదించడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో నిరుపేదల ఆర్థికంగా నిలబడుతున్నాయి... రాజంపేట టీడీపీ ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం

### రాజంపేట నియోజకవర్గం

సిద్దవటం – జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్,20సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో నిరుపేదల ఆర్థికంగా నిలబడుతున్నాయి... రాజంపేట టీడీపీ ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం 8,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (%జవీ=ఖీ% ) చెక్కును బాధితునికి పంపిణీ చేసిన రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గౌరవ శ్రీ సుగావాసి బాల సుబ్రహ్మణ్యం రాజంపేట నియోజకవర్గం, సిద్దవటం మండలం, టాక్కోలి గ్రామానికి చెందిన , నెలటూరి వెంకట ప్రవీణ్ గారి మన తెలుగుదేశం ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ (%జవీ=ఖీ% )ఫండ్ కి రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కార్యాలయం నుంచి దరఖాస్తు పెట్టుకోవడం ఇటీవల కాలంలో జరిగింది.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుంది. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని పక్కనపెట్టి ప్రజలను ఏ రకంగా పీడించిందో మనమందరం చూసాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు,నిరుపేద కుటుంబాలకు డబ్బులను అందజేసి వారికి ఆపదలో అండగా నిలుస్తున్నారు.లి అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకోగలరని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు టాక్కోలి గ్రామం 8,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధితునికి పంపిణీ చేసిన రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గౌరవ శ్రీ సుగావాసి బాల సుబ్రహ్మణ్యం రాజంపేట నియోజకవర్గం, సిద్దవటం మండలం, టాక్కోలి గ్రామానికి చెందిన , నెలటూరి వెంకట ప్రవీణ్ గారి మన తెలుగుదేశం ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ కి రాజంపేట తెలుగుదేశం పార్టీ



ఇంచార్జ్ కార్యాలయం నుంచి దరఖాస్తు పెట్టుకోవడం ఇటీవల కాలంలో జరిగింది.లి ఈ సంద ర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగ తిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుంది. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని పక్కనపెట్టి ప్రజలను ఏ రకంగా పీడించిందో మనమందరం చూసాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు,నిరుపేద కుటుంబాలకు డబ్బులను అందజేసి వారికి ఆపదలో అండగా నిలుస్తున్నారు. అర్హులైన మధ్యతరగతి పేద కుటుం బాలు సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకోగలరని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు .

# రైతుల సంక్షేమమే, కూటమి ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ప్రభుత్వం, రైతుల పాడి పరిశ్రమకు అండగా ఉంటుందని రుజువైందని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం**



రాజంపేట నియోజవర్గం సిద్ధపటం – జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్,20 మండలం, మాధవరం,–1 గ్రామం, బంగారు పేటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గుండ్ల,పెద్ద సుబ్బరాయుడు,2,లక్షల,30, వేల రూపాయల నిర్మాణంతో గోకుల షెడ్డు నిర్మాణం నిర్మించారు శుక్రవారం రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ సుగవాసి బాల సుబ్రమణ్యం ప్రారంభోత్సవం చేశారు.లి ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా పాడి రైతులకు అండగా, ఉంటుందని, గోవుల సంరక్షణకై నాగేంద్ర,రైతు నిర్దేశించిన కాలంలో నిర్మాణం పూర్తి చేశాడని గ్రామాల్లో ఉన్న పాడి రైతులు ఇటువంటి గోకుల షెడ్డు నిర్మాణానికి అర్హులైన వారికి అందరికీ అందిస్తామని పెన్నా నది నుండి మంచినీరు అందడం లేదని మహిళలు ఫిర్యాదు చేశారని,, చేనేత కార్మికుల సమస్యలపై పరిష్కారం చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా అని అన్నారు. ఈ సందర్భంగా ముందుగా గుండ్ల పెద్ద సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు సుగవాసి గారికి బాణసంచా పిలుస్తూ డప్పు వాయిద్యాల మధ్య మంగళహారతితో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజ్జి స్టేడియంలో మల్టీ పర్పస్ ఇండోర్ హాల్ ప్రారంభించిన క్రీడా మంత్రి

**క్రీడాంధ్ర ప్రదేశ్ గా రూపొందించే లక్ష్యంతో క్రీడా పాలసీ**

**అమరావతిలో 2027 జాతీయ క్రీడలను నిర్వహించేందుకు సన్నాహాలు**

**క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు 2 నుంచి 3 శాతం కు పెంపు**

**జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాష్ట్రం నుంచి పాల్గొని, పతకాలు సాధించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు**

**రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో క్రీడా వసతుల కల్పన : రాష్ట్ర రవాణా, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



విజయనగరం, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 20:రాష్ట్రంలో పెద్ద ఎత్తున క్రీడలను ప్రోత్సహించి క్రీడాంధ్ర ప్రదేశ్ గా రూపొందించే లక్ష్యంతో దేశంలోనే అత్యుత్తమ క్రీడాపాలసీని తీసుకు రావడం జరిగిందని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో క్రీడాకారుల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా అన్ని ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు, స్టేడియంలు, అకాడమిలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. నగరంలోని విజ్జి స్టేడియంలో రూ.6.00 కోట్ల వ్యయంతో నిర్మించిన మల్టీ పర్పస్ ఇండోర్ హాల్ ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే అదితి గజపతితో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజ్జి స్టేడియంలోని మల్టీ పర్పస్ ఇండోర్ హాల్ లో మంత్రులు రాంప్రసాద్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే అదితి గజపతి, జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేద్కర్, శాప్ ఎం.డి. గిరీశ తదితరులు షటిల్ ఆడారు. జిల్లాకు చెందిన క్రీడాకారుల తో మంత్రులు, అధికారులు ముచ్చటించారు. ఈ సందర్భంగా క్రీడా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లలో క్రీడా లోకం నిర్వీర్యం అయ్యిందన్నారు. రాష్ట్రం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రస్తుతం వున్న 2 శాతం రిజర్వేషన్ ను 3 శాతంకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి కార్పొరేట్ స్థాయి వరకు పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహించేలా చేపడతామన్నారు. వచ్చే జాతీయ క్రీడలను 2027 లో అమరావతిలో నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో క్రీడా వసతులను కల్పి స్తామని మంత్రి పేర్కొన్నారు.విజ్జి స్టేడియంలో మల్టీ పర్పస్ ఇండోర్ హాల్ దాదాపుగా గతంలో ముఖ్యమంత్రిగా శ్రీ చంద్రబాబు నాయుడు వున్న సమయంలోనే పూర్తయ్యిందని, మిగిలిన కొద్ది పనులను గత ప్రభుత్వం పూర్తి చేయకుండా వదిలి పెట్టిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే మిగిలిన 15 శాతం పనులు పూర్తిచేసి ఈ స్టేడియంను క్రీడాకారులకు అందుబాటు లోకి తీసుకు రావడం జరిగిందన్నారు.

# విద్య ద్వారానే అభివృద్ధి : కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్





జనసముద్రం న్యూస్, దుర్గి, డిసెంబర్ 20.విద్య ద్వారానే అభివృద్ధి జరుగుతుందని, పేద వర్గాలు విద్య ద్వారానే అభివృద్ధి చెందుతారని సామాజిక అసమానతలు రూపుమాపటానికి విద్య అవసరమని, దళితులు పేద వర్గాలవారి విద్యాభివృద్ధికి కార్డ్స్ సంస్థ కృషి చేస్తుందని కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అన్నారు.శుక్రవారం కార్డ్స్ సంస్థ పల్నాడు శాఖ దుర్గిలోని ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటు చేసిన బాలబాట (డీఓ)డెవలప్మెంట్ ఆర్గనైజర్ల సమావేశంలో తాళ్లూరి అమర్నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్ర మానిక బాలబాట ఏ సి ఓ కుక్కమూడి ప్రమీల అధ్యక్ష వహించారు. దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ మాచర్ల ,వెల్దుర్తి,దుర్గి ప్రాంతాలలో విద్యకు దూరమైన పిల్లలను గుర్తించి కార్డ్స్ సంస్థ వాళ్లకు విద్యనందించి వాళ్లను గురుకుల పాఠశాలలో చేర్చే విధంగా కృషి చేయటం ప్రశంసనీయం అని,కార్డ్స్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని బాలబాట డిఓలంతా ఉన్నత చదువులు చదువుకొని సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, నేటి బాలలే రేపటి భావి తరాల పౌరులని, సమసమాజ స్థాపనకు కృషి చేయాలి అన్నారు. కలిమెల సైమన్ మాట్లాడుతూ విద్యార్థి స్థాయిలో ఉన్న బాలబాట డివోల్లంతా మంచిగా చదువుకొని తెలివితేటలను, జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. పాస్టర్ కుక్కమూడి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ బాలబాట డిఓ లందరికీ ముందుగా క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలబాట ఆర్ సి ఓ పేరుపోగు ప్రసాద్,ఏ సి ఓ కుక్కమూడి ప్రమీల మాట్లాడారు. బాలబాట ప్రతిజ్ఞ , బాలబాట నినాదం, చైతన్య గేయాలు ఆలపించారు. ఈ బాలబాట కార్యక్రమంలో 25 మంది డివోలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.

## ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు.

**- వైజాగ్ ఎయిర్ పోర్ట్ లో మంత్రికి ఘన స్వాగతం పలికిన నాయకులు, అధికారులు.**



విశాఖపట్నం, జన సముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 20. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు విశాఖపట్నం చేరుకున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయంలో మంత్రికి జిల్లా అధికారులు ఘనస్వాగతం పలికారు.

# ఎమ్మెల్యేమద్దిపాటిచేతులమీదుగా సీఎంసహాయనిధిలబ్ధిదారులకు అందజేత



(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) జి కొత్తపల్లి డిసెంబర్ 20:ద్వారక తిరుమల మండలం, జి.కొత్తపల్లి గ్రామంలో కొత్తగూడెం, జి కొత్తపల్లి ,దేవినేని వారి గూడెం , తిరుమల పాలెం , రామన్నగూడెం చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 4,84,385/- రూపాయలు చెక్కులను స్థానిక మండలం నాయకులు గ్రామ నాయకులు అధ్యక్ష తన లబ్ధిదారులకు చెక్కులనుఅందజేసిన గోపాలపురం నియో జక వర్గ శాసనసభ్యులుమద్దిపాటి వెంకట రాజు, ఈ కార్యక్రమంలో. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్య నారా యణ, మండల జన సేన పార్టీ అధ్యక్షులు దాకారపు నర సింహమూర్తి,మరియు .ఎన్డిఏ కూటమినాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి



(జనసముద్రంన్యూస్ తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) నల్లజర్ల, డిసెంబర్ 20:నల్లజర్ల మండలం, ఆవపాడు, సింగారాజుపాలెం , తెలికిచెర్ల , దూబచర్ల , గంటవారిగూడెం , పుల్లలపాడు గ్రామాలకు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 7,56 ,673/- రూపాయలు చెక్కులను అందజేసిన గోపాలపురం నియోజకవర్గశాసనసభ్యులు మద్దిపాటి వెం కట రాజు మాట్లాడుతూ. ఆపదలో ఉన్న పేదవారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సీఎం సహా నిధి అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమినేతలుమరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## నీటి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన భూసాని నాగరాజు కి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించిన యాగంటి

జనసముద్రం న్యూస్, దుర్గి మండలం, డిసెంబర్ 20.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ఆత్మకూరు గ్రామంలోని 650 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మాచర్ల నియోజకవర్గం లోనే అతిపెద్ద చెరువుకి ఏకగ్రీవంగా నీటి సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన పోలేపల్లి గ్రామానికి చెందిన భూసాని నాగరాజు కి మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆత్మకూరు చెరువుకి సంబంధించి గ్రామాలకు త్రాగు నీరు మరియు ఆయకట్ట వున్నా పంట పొలాలకి సక్రమంగా నీళ్లు అందించాలని, మరియు ఎండాకాలంలో కూడా చెరువులో నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.చెరువు నీరు వృధాగా పోకుండా కట్ట పటిష్టంగా ఉండేలా, నీరు వృధాగా పోకుండా ప్రతి నీటి బొట్టు ని పంట పొలాలకు ఉపయోగపడేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి మాజీ సర్పంచ్ భూసాని మల్లయ్య, వెంకట రెడ్డి, అనంతరామయ్య, తిక్కా కొండలు, బొట్టు కోటేశ్వరావు, దుర్భాగులు ప్రసాద్ రావు పాల్గొన్నారు.




## 8 ఆర్టీసి బస్సులను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి

**- విజయనగరంలో బస్సులు ప్రారంభించిన రాష్ట్ర రవాణా శాఖామంత్రి మండిపల్లి**

**- రాం ప్రసాద్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే అతిది గజపతి రాజు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

విజయనగరం, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్, 20.శుక్రవారం విజయనగరం ఆర్.టి.సి డిపో లో రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 8 బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. రెండు బస్సు లు విజయనగరం నుండి శ్రీకాకుళం కు కాగా మిగిలినవి అనకాపల్లి, శ్రీకాకుళం డిపో లకు చెందినవి. అనంతరం కార్మికుల నుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల్లోనే ఆర్.టి.సి ఉద్యోగులకు నైట్ అవుట్ అలవెన్స్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి కి అందరం రుణపడి ఉండాలన్నారు. కార్యక్రమం అనంతరం ఉత్తమ సేవలందించిన డ్రైవర్లకు , కండక్టర్లకు ప్రశంసా పత్రాలను, నగదు పారితోషికాన్ని మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎం. ఎస్. ఎం. ఈ , సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్థానిక శాసన సభ్యులు అదితి గజపతిరాజు, ఆర్.టి.సి జోనల్ చైర్మన్ దున్ను దొర ఆర్.టి.సి ఈ.డి విజయకుమార్ ,జిల్లా ప్రజా రవాణా అధికారి అప్పల నారాయణ , డిప్యూటీ సి.పి.ఎం సుధా బిందు ఆర్.టి.సి యూనియన్ ప్రతినిధులు , ఉద్యోగులు పాల్గొన్నారు.




## చంద్రబాబునాయుడు ని కలిసిన మాచర్ల కూటమి నేతలు

జనసముద్రం న్యూస్, మాచర్ల, డిసెంబర్ 20.వెలగపూడి లోని సియం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ని మాచర్ల నియోజకవర్గం కూటమి నేతలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈసందర్భంగా వారు మాచర్ల పట్టణం మరియు నియోజకవర్గం లోని సమస్యలను సియం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వివరించారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టు కెనాల్ కమిటీ ఛైర్మన్ రేసులో ముందంజలో పంగులూరి అంజయ్య

జనసముద్రం న్యూస్, డిసెంబర్ 20, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.నాగార్జునసాగర్ ప్రాజెక్టు కెనాల్ కమిటీ ఛైర్మన్ రేసులో మాచర్ల టీడీపీ నేత పంగులూరు అంజయ్య ముందంజలో ఉన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి అంకితభావంతో పనిచేస్తూ నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా వారికి అండగా నిలిచి పార్టీని నియోజకవర్గంలో గెలిపించడంలో అంజయ్య పాత్ర మరువలేనిది. 2004 నుంచి 2014 వరకు పార్టీ ప్రతిపక్షంలో వున్నప్పుడు 10 సంవత్సరాలు కారంపూడి మండల పార్టీ అధ్యక్షుడు గా మండలంలో పార్టీ నీ నడిపించడమే కాకుండా నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు గా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ఘనత అంజయ్య ది. 2014 పార్టీ అధికారంలో వున్నప్పుడు నాటి టీడీపీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ను ప్రజలకు అందించడంలో అంజయ్య విశేష కృషి చేసిన విషయం నియోజకవర్గం లో అందరికీ తెలిసిందే. 2019 లో పార్టీ అధికారం కొల్పోయాక మాచర్ల నియోజకవర్గాల్లో టీడీపీ జెండా పట్టుకోవడానికి కూడా భయపడ్డ రోజుల్లో 5 మండలాల పరిధిలోని నాయకులు కార్యకర్తలను కలుపుకొని అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి నియోజకవర్గ పరిస్థితులను తెలియచేసి బ్రహ్మానందరెడ్డి నాయకత్వం లో పార్టీ ని ముందుకు నడిపించిన వ్యక్తి అంజయ్య. నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కో ఆర్డినేటర్ గా 2024 ఎన్నికల్లో అన్ని బూత్ లలో టీడీపీ మెజారిటీ సాధించడంలో కూడా అంజయ్య తీవ్ర కృషి చేశారు. బ్రహ్మానందరెడ్డి వెన్నంటి ఉండి అందరినీ సమన్వయ పరిచి చరిత్రలో ఎరుగని భారీ మెజారిటీ తో బ్రహ్మానందరెడ్డి గెలుపు లో కీలకపాత్ర పోషించిన అంజయ్యకు సముచిత స్థానం కల్పించాలని నియోజకవర్గంలోని అన్ని గ్రామాల టీడీపీ నేతలు, కార్యకర్తలు కోరుకుంటు



న్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాస రావు ఆశీస్సులు మెండుగా ఉన్న అంజయ్య కు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కెనాల్ కమిటీ ఛైర్మన్ పదవి దక్కడం దాదాపు ఖాయమేనని నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# 48వ వార్డులో వెలగని వీధి దీపాలుపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన గంకల కవిత అప్పారావు

**తుఫాన్ ను సైతం లెక్క చేయకుండా వార్డు అంతటా తిరిగి వెలగని వీధి దీపాలు గుర్తించిన గంకల కవిత అప్పారావు**

**అతి త్వరలో వార్డులో వెలగని వీధి దీపాలు లేకుండా చర్యలు చేపడతాం**

**అధికారులతో కలిసి జవహర్ లాల్ నెహ్రు నగర్,ఏ ఎస్ ఆర్ కాలనీ,మహాత్మా గాంధీ నగర్,ఇందిరా నగర్-5 ప్రాంతంలో వెలగని వీధి దీపాలు పరిశీలన**



జనసముద్రంన్యూస్,కంచరపాలెం,విశాఖపట్నం, డిసంబర్20గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 48వ వార్డులో వీధి దీపాలు సరిగా వెలగడం లేదని గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన పిర్యాదు మేరకు జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు జీవీఎంసీ కౌన్సిల్ లో చర్చించి వార్డులో నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ చర్చించారు.ఈ విషయమై గురువారం నాడు వార్డులో గల జవహర్ లాల్ నెహ్రు నగర్,ఏ ఎస్ ఆర్ కాలనీ,మహాత్మా గాంధీ నగర్,ఇందిరా నగర్-5 ప్రాంతంలో జీవీఎంసీ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 60 వెలగని వీధి దీపాలను గుర్తించారు.తుఫాన్ ను సైతం లెక్క చేయకుండా వార్డు అంతటా గ్రామస్తులతో కలిసి తిరిగి వెలగని వీధి దీపాలు గుర్తించిన అధికారులకు తక్షణమే నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ గంకల కవిత అప్పారావు కోరారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వీధి దీపాలు సరిగ్గా వెలగడం లేదని అందిన పిర్యాదు మేరకు వార్డులో పరిశీలన చేసి వీధి దీపాల పనితీరు పై అసహనం వ్యక్తం చేయడం జరిగిందని,ఈ విషయమై జీవీఎంసీ అధికారులతో కలిసి జవహర్ లాల్ నెహ్రు నగర్,ఏ ఎస్ ఆర్ కాలనీ,మహాత్మా గాంధీ నగర్,ఇందిరా నగర్-5 ప్రాంతంలో పర్యటన చేసి వెలగని వీధి దీపాలుపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గుర్తించడం జరిగిందని త్వరలో వీధి దీపాల సమస్యకు పరిష్కారం చూపుతామని,పాడైపోయిన 60 వీధి దీపాల స్థానంలో నూతన వీధి దీపాలు ఏర్పాటు చేసి వార్డులో వెలగని వీధి దీపాలు లేకుండా చర్యలు చేపడతామన్నారు.గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన ప్రతి పిర్యాదుపై పరిష్కారం చూపబడుతుందని అన్నారు.వార్డు ప్రజల వీధి దీపాల సమస్యపై పర్యటన చేసి పరిష్కార దిశగా హామీ ఇచ్చినందుకు వార్డు ప్రజలు గంకల కవిత అప్పారావుకు అభినందనలు తెలిపారు.

# ఎ పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి ఐ టి యు)

**సమ్మె కాలపు ఒప్పందాలు, ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 26 రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు 2025 జనవరి 10 న దీక్షలు**



జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,డిసెంబర్20మున్సిపల్ కార్మికులు గత ఏడాది నిర్వహించిన 16 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలైన రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్ గ్రేషియో, ధహన సంస్కారాలకు ఆర్థిక సహాయం, ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంపు , సంక్షేమ పథకాలు తదితర డిమాండ్ల పరిష్కారం లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనిచివేత ధోరణిని నిరసిస్తూ గత ఏడాది సమ్మె ప్రారంభం అయిన డిసెంబర్ 26 న మున్సిపల్ కార్యాలయాల వద్ద ధర్నాలు, జనవరి మూడో తేదీ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలపై ధర్నాలు, జనవరి 10వ తేదీ , మున్సిపల్ కార్యాలయాల వద్ద రిలే దీక్షలు . నిర్వహించాలని రాష్ట్ర విస్తృత సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర విస్తృత సమావేశం పిలుపునిచ్చింది. , గురువారం విజయవాడ లోని మాకినేని బసవన్నయ్య విజ్ఞాన కేంద్రం నందు కె. సామ్రాజ్యం అధ్యక్షతన మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఫెడరేషన్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మె కాలపు ఒప్పందాలతో పాటు ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని, కార్మికుల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా కార్మికుల సమస్యలకు పట్టించు కోవడం లేదు అని అన్నారు. ఈ కాలంలో ముఖ్యమంత్రి మున్సిపల్ శాఖ మంత్రి అధికారులను పలు పర్యాయాలు కలిసిన ఏమాత్రం సమస్యల పట్ల స్పందించలేదని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో ఉన్న ఫైళ్ళని తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చాక వెనక్కి తెప్పించారని దీని మూలంగా సమస్యల పరిష్కారం ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ నవంబర్ నెల జీతాలు రాక విశాఖ మరియు ఒంగోలు లాంటి నగరాలలో కార్మికులు అవస్థలు పడుతున్నారని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. నూకరాజు తెలిపారు. అందర గ్రౌండ్ కార్మికులు మరియు పార్కుల్లో పనిచేసే కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు చెల్లించకుండా తక్కువ జీతాలు చెల్లించడం మానుకోవాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉరు కూటి రాజు, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పర్మినెంట్ కార్మికులకు సరెండర్ లీవులు గాని, జిపి ఎఫ్ అకౌంట్ లో ఓపెన్ చేయకుండా ఏళ్ల తరబడి ప్రభుత్వాలు నిర్లక్ష్యం వ్యవహారం మానుకోవాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. వై. నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. మహిళా కార్మికులపై జరుగుతున్న లైంగిక వేధింపులు అత్యాచారాలను అరికట్టాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. సామ్రాజ్య%శీ% ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.ముత్యాల రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సోమయ్య, ఎం. వి. ప్రసాదరావు, , రాష్ట్ర నాయకులు గొలగాని అప్పారావు, ఎన్. బలరాం, కొర్నెపాటి శ్రీనివాసరావు, బి. విజయకుమార్, . జగన్మోహన్రావు, , విజయలక్ష్మి, తిరుపతమ్మ, వెంగమ్మ, రత్నమ్మ, ఏ.జాన్ బాబు, సింహా చలం, కృష్ణ , అశోక్, కే. నాగేంద్రబాబు, ఈ ఆదినారాయణ, పి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## కాలువలో పడి గల్లంతైన విద్యార్థి.. శవమై తేలాడు

జనసముద్రం న్యూస్ రెంటచింతల డిసెంబర్ 20.

ఈతకి వెళ్లి కాలువలో పడి గల్లంతైన విద్యార్థి శుక్రవారం శవమై తేలాడు. మండలంలోని జెట్టిపాలెం గ్రామానికి చెందిన తాటిమళ్ళ కోటేశ్వరరావు(14) రెంటచింతల లోని బాల వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 18వ తేదీన మాచర్ల సమీపంలో నివాసముంటున్న వాళ్ళ అమ్మమ్మ ఇంటికి వెళ్లాడు. సమీపంలోని బొంబాయి కంపెనీ కాలువ వద్దకు ఈతకు వెళ్లిన విద్యార్థి నీటమునిగి ప్రవాహ ఉధృతిలో గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యులు విద్యార్థి జాడ కొరకు గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం రిజర్వాయర్ లో విద్యార్థి మృతదేహం లభ్యమైంది. శవ పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థి దుర్మరణానికి స్కూల్ యాజమాన్యం సంతాపం వ్యక్తం చేసి సెలవు ప్రకటించారు.



## పల్లెల్లో ప్రగతి బాటలు

**- జోరుగా సీసీ రోడ్ల నిర్మాణాలు**

జన సముద్రం న్యూస్ రెంటచింతల డిసెంబర్ 20.గత ఐదేళ్ల జగన్ పాలనలో గ్రామీణ రహదారులు అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పల్లె ప్రగతి పై నిర్లక్ష్యం వహించి పంచాయతీలకు వచ్చిన నిధులను గత ప్రభుత్వం దారి మళ్లించి రహదారులపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతో గ్రామీణ రహదారులు గుంతలతో అధ్వానంగా మారాయి. ప్రధాన రహదారులు సైతం గుంతల మయం కావడంతో కనీసం ప్రయాణం చేయడానికి వీలు లేని పరిస్థితి గతంలో నెలకొంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పల్లెల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించి అధికారంలోకి వచ్చిన ఏడు నెలల కాలంలోనే పంచాయతీల అభివృద్ధి కోసం పలుమార్లు నిధులు విడుదల చేసి గ్రామాభివృద్ధికి బాటలు వేసింది. అందులో భాగంగానే ఉపాధి హామీ నిధులతో సీసీ రహదారులు, ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక చర్యలు చేపట్టింది. మండల కేంద్రమైన రెంటచింతలలోని రెండు పవిత్ర దేవాలయాల నడుమ ఉన్న రహదారి ఎన్నో ఏళ్లుగా దుర్గంధమయమై జనం నడవలేని పరిస్థితి. ఇప్పుడు ప్రభుత్వం ఉపాధి హామీ కింద రూ.10 లక్షలు నిధులు కేటాయించడంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. మండల పరిధిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు ముందస్తు ప్రణాళిక మేరకు సీసీ రోడ్ల నిర్మాణం కొనసాగుతోంది. ఉపాధి హామీ నిధులతో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్లు రానున్న సంక్రాంతి నాటికి పూర్తిగానున్నాయి.




## మాచర్ల ఆర్టీసీ డిపో నుండి బెంగళూరుకి బస్ సౌకర్యం

జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 20.మాచర్ల నుంచి బెంగళూరుకి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల నుండి మార్కాపురం,మైదుకూరు, కడప,రాయచోటి, మదనపల్లి మీదుగా సర్వీస్ నెంబర్ 36008 కలదు. ఈ బస్ సాయంత్రం ప్రతి రోజూ గం.5:30 ని.లకి మాచర్లలో బయలుదేరి కడప కి రాత్రి 11:15ని.లకి చేరుకొని అక్కడ్నుంచి మదనపల్లి మీదుగా మరుసటి రోజు ఉదయం 6 గంటలకి బెంగళూరు చేరుకుంటుందని మేనేజర్ తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు.



## ఏపీ అసెంబ్లీని సందర్శించిన కటికల


జనసముద్రం న్యూస్, డిసెంబర్ 20.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షుడు కటికల బాలకృష్ణ ఇటీవల ఏపీ రాజధాని అమరావతి లోని అసెంబ్లీని సందర్శించారు. ఆయన వెంట తండా మస్తాన్ జానీ మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు ఉన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్ర గౌడ్

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 20 ( పామిడి )పామిడి పట్టణం, శుక్రవారం రోజున గుంతకల్లు మండలం అయ్యావారిపల్లి గ్రామ వాస్తవ్యులు తెదేపా నేత మేడిపల్లి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు మాజీ శాసనసభ్యులు,తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ టీడీపీ శ్రేణులతో కలిసి కోగటం ఫంక్షన్ హాల్ నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ ఎం హెచ్, లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ,గుత్తి మండలం మాజీ ఎంపీపీ వీరభద్రయ్య, రంగా, మస్తాన్, గాది లింగేశ్వర గౌడ్, మరియు గుంతకల్లు మండలం మరియు పామిడి పట్టణం టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



జనసముద్రం న్యూస్ రెంటచింతల డిసెంబర్ 20. యువతి ఆదృశ్యమైన సంఘటన రెంటచింతల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని మంచికల్లు గ్రామానికి చెందిన ఆరే పిచ్చయ్యకు తెలంగాణ రాష్ట్రం దామరచర్ల మండలం వాడపల్లి గ్రామానికి చెందిన సునీత(19)తో గత నాలుగు నెలల క్రితం వివాహం జరిగింది. బ్యాంకు పనుల నిమిత్తం ఈనెల 18వ తేదీన రెంటచింతల వెళ్ళి తిరిగి వస్తానని ఇంటి వారికి చెప్పి బయలుదేరిన సునీత ఆ తర్వాత ఆచూకీ లేకుండా పోయింది. నేటి వరకు యువతి జాడ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. యువతి తల్లి పిల్లి నాగమణి స్థానిక పోలీస్ స్టేషన్లో యువతి అదృశ్యంపై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## కేసీపి గెస్ట్ హౌస్ నందు జరిగిన పల్నాడు జిల్లా బీసీ సమన్వయ కమిటీ సమావేశం

జనసముద్రం న్యూస్, మాచర్ల, డిసెంబర్ 20.

పల్నాడు జిల్లా మాచర్ల కేంద్రంగా కేసిపి గెస్ట్ హౌస్ నందు పలనాడు జిల్లా బీసీ సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడమైనది.ఈ సమావేశంలో పలనాడు జిల్లా బీసీ సమన్వయ కమిటీ ని నియమించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంగడాల పూర్ణచంద్రరావు రాష్ట్ర బీసీ సమన్వయ కమిటీ చైర్మన్ మరియు కో కన్వీనర్ గుండాల సైదులు యాదవ్ పాల్గొన్నారు. జిల్లా చైర్మన్ గా అంకమ్మరావ్ కన్వీనర్ గా పి జానీ బాషా నియామకం జరిగింది. కావున పలనాడు జిల్లాలో అన్ని నియోజకవర్గాల బీసీ నాయకులు కుల సంఘ నాయకులు అన్ని రాజకీయ పార్టీల్లో పనిచేస్తున్న బీసీ నాయకులు పార్టీలకతీతంగా కులగణన కోసం పోరాటంలో పాల్గొని బీసీ కులాల అభివృద్ధికి తోడ్పాటు కాగలరని రాష్ట్ర బీసీ సమన్వయ కమిటీ కో- కన్వీనర్ జి.సైదులు కోరుతున్నారు.

# నేడు మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కటింగ్ , అన్నదానం , వస్త్ర దానం

కాశీ నగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 21 ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డినేడు 21-12-2024 పుట్టినరోజు సందర్భంగా ఓబులవారిపల్లి మండలంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం (నిత్య అన్నదాన ఆశ్రమం ) నందు ఓబులవారిపల్లి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వత్తలూరు. సాయి కిషోర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ అనంతరం అద్భుత అన్నదానం , వస్త్ర దానం జరుగుతుందని మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారనివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గం మరియు ఓబులవారిపల్లి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బృందం ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు.ఒక వారం రోజులు ముందుగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఒక రోజుకు సరిపడా నిత్యవసర సరుకులను నూతన వస్త్రాలను అందించి నేడు 21-12-2024 మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలతో అద్భుత అన్నదానం, వస్త్ర దానం కొరకు ఒక వారం రోజులు ముందుగా రిజిస్టర్ చేసుకున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య ప్రత్యేకంగా తెలిపారు.





## సుంకులమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణ

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 20 ( గుత్తి )

గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ గుత్తి మండలం ఎంగిలిబండ గ్రామం ఎస్సీ కాలనీ నందు సుంకులమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మరియు గుడి ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని సుంకులమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుమ్మనూరు నారాయణ ఎంగిలిబండ గ్రామంలో నూతన నీటి బోరు ను ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు.



## ఫాతిమా స్కూల్ నందు క్రిస్మస్ మరియు ఫాతిమా స్కూల్ వార్షికోత్సవం వేడుకల్లో గుమ్మనూరు నారాయణ

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 20 ( గుత్తి )

చిప్పిగిరి మండలం ఫాతిమా స్కూల్ నందు క్రిస్మస్ మరియు ఫాతిమా స్కూల్ వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ పాల్గొన్నారు. అనంతరం ఫాతిమా స్కూల్ నందు చదువుకుంటున్న రామదుర్గం చర్చ్ ఆశ్రమం నందు ఉన్న 16 మంది అనాథ ఆడపిల్లలు ప్రతి సంవత్సరం గుమ్మనూరు నారాయణ 50 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది ఈ సంవత్సరం గుమ్మనూరు నారాయణ వారి కుమారుల చేతుల మీదుగా 50 వేల రూపాయలను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆలూరు విల్డ్ ప్లాంట్ గిరి ఫాతిమా స్కూల్ వాటర్ ప్లాంట్ కు 50 వేల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం మరియు తెలుగుదేశం పార్టీ నాయ కులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కుంభం చిత్రపటానికి పాలాభిషేకం

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:


జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలోని సాగునీటి కాలువలకు దాదాపుగా 500 కోట్లు మంజూరు చేయించిన కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ పేదల పార్టీ అని కొనియాడారు.భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధు లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,జిల్లా మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డికి, కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, సీనియర్ నాయ కులు గడ్డం బాల్ రెడ్డి,సోమ గోపాల్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు బద్దం వాసు దేవరెడ్డి,ప్రధాన కార్యదర్శి సోమ శివకుమార్,నాయకులు కాసుల వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,సామల వేణు,పంజాల శ్రీనివాస్ గౌడ్,రాములు నాయక్,ఎండి .జానీ, శ్రీధర్, శ్రీకాంత్, ప్రదీప్, సందీప్, సాయినాథ్, నవీన్, శరత్, వర్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సిసి రోడ్ పనులకి శంకుస్థాపన

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపాలిటీలోని 31 వ వార్డు పహాడినగర్ ( మక్కా మసీద్ )దగ్గర నూతన సీసీ రోడ్ పనులకి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి,జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ అవేస్ చిస్తీ,వార్డ్ కౌన్సిలర్ వెంకట నర్సింగ్,షాదిఖానా చైర్మన్ అజాస్,జిల్లా కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి ఎండీ. మజార్, పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేష్,27 వార్డ్ కౌన్సిలర్ ఎండీ. సలాఉద్దిన్,సీనియర్ కాంగ్రేస్ నాయకులు ఎండీ.అబెద్ అలీ,మాజీ కౌన్సిలర్ లయిక్ అహ్మద్,వినయ్ మరియు వార్డ్ సభ్యులు,మున్సిపల్ అధికారులు పాల్గొనడం జరిగింది.



## హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో పల్లి వేట గణపతి హెూమం కలశ పూజ అభిషేకాలు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు 19వ సంవత్సర మండల పూజాలో భాగంగా పల్లి వేట కార్యక్రమం పురస్కరించుకొని బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ గారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీ నరేంద్ర శర్మ, కృష్ణ కుమార్ శర్మ లు ఉదయం గణపతి హెూమము, కలశ పూజ, స్వామివారికి నవాభిషేకాలు, దేవత ఆహ్వానము, బలిహరణం, కార్యక్రమాలు నిర్వహించుకుని స్వామి వారు ఊరేగింపుగా శ్రీర యాదాద్రి రైస్ ఇండస్ట్రీస్ వద్ద ఏర్పాటుచేసిన పుంగావనము లో పూ పూజా కార్యక్రమాల అనంతరం ఆలయంలో స్వామివారికి పవళింపు సేవా కార్యక్రమాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక చైర్మన్ అయితే రాములు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు, సేనాధిపతిగా ఉపేందర్ గురుస్వామి, మాజీ చైర్మన్లు మంచాల ప్రభాకర్, బెల్ల వెంకటేష్, ముఖ్య సలహాదారు పసుపు నూరి నాగభూషణం, ప్రధాన కార్యదర్శి దిండి సత్యం గురు స్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి చీకటిమల్ల రాములు గురుస్వామి, తన్నీరు శ్రీను స్వామి, ఆలే నరేష్ స్వామి, అయిత శ్రీను, చింత రవి, చంద మహేందర్, చామ నాగేందర్, మంచుకొండ వినోద్, రావుల శ్రీధర్, పోకల సోమన్న, సుగ్గుల చంద్రశేఖర్, ఇరుకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకి కాలువలకు నిధులు విడుదల చిత్రపటానికి పాలాభిషేకం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:భువనగిరి మండలం అనాజిపురం గ్రామం చెరువు అలుగు వద్ద బుణాధి గాని చెరువుకు వెళ్లే కాలువ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉత్తంకుమార్ రెడ్డి భారీ నీటిపారుదల శాఖ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ధర్మారెడ్డి కాల్వ బునాది గాని కాలువలకు 475 కోట్లు మంజూరు చేసినారు దీనికి విశేషంగా కృషిచేసిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గార్లకు పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్ భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు భువనగిరి మండలం మాజీ ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి మరియు మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ చుక్క స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ కొండల్ రెడ్డి బొల్లేపల్లి అశోక్ మాజీ ఉప సర్పంచి మైలారం వెంకటేష్ మండల నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణిలో కాలం చెల్లిన యంత్రాలతో కార్మికుల జీవితాలతో చెలగాటం : సామాజిక కార్యకర్త కర్నె రవి.

- ఓసి -2 ప్రమాదాలకు భాధ్యత ఎవరిది...విషాదంలోనూ వేడుకలా..?
- కార్మికున్ని కోల్పోయిన బాధ లేకుండా ముగ్గుల పోటీలా....?
- కార్మిక సంఘాలు ఎవరి కోసం పని చేస్తున్నాయి...?






జనసముద్రం న్యూస్ ,మణుగూరు, డిసెంబర్ 20.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు సింగరేణి యాజమాన్యం గని కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని, ఉత్పత్తి పై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణ పై లేదని,సామాజిక కార్యకర్త కర్నె రవి అధికారుల తీరుపై మండిపడ్డారు. సింగరేణిలో జరుగుతున్న కార్మిక శక్తి దోపిడీపై, కాలం చెల్లిన యంత్రాల మనుగడపై శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఓసి -2 లో జరిగిన ప్రమాదంలో ఆపరేటర్ మృతి ఘటన పై సమగ్ర విచారణ చేపట్టి ప్రమాదానికి కారకులైన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.గని ప్రమాదాలతో కార్మికులు భయాందోళనకు గురవుతున్నారనన్నారు. బొగ్గు ఉత్పత్తితో పాటు రక్షణ పై అధికారులు దృష్టి సారించాలని, ప్రమాదాలకు సంబంధించి బాధ్యులను సస్పెండ్ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సింరేణి అధికారులు ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకోవాడానికే పని చేస్తున్నట్లు కనబడుతుందని, కార్మికుల సంక్షేమం పట్ల యాజమాన్యానికి పట్టింపు లేదని, కార్మికులను కాపాడటంలో భద్రత ప్రమాణాలు పాటించడం లేదన్నారు.ఓసి -2 ప్రమాదానికి సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని, కార్మిక అవగాహన లేని సూపర్వైజర్లు, కాలం చెల్లిన యంత్రాలు, వాహనాలు, సరైన రక్షణ చర్యలు లేక పోవడంతోనే ప్రమాదం జరిగిందని ఆరోపించారు.రక్షణకు సంబంధించి రోడ్ల విషయంలో, దుమ్మును అరికట్టడం, ఫైర్ కోల్ నిరోధించడం, మిషనరీ పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి అందించడం లో అధికారులు నిర్లక్ష్యంవహించి,కార్మికులను ఇబ్బంది పెట్టడానికి పనిచేస్తున్నారని విమర్శించారు. కార్మికుల సమస్యలను పట్టించుకోవాల్సిన కార్మిక సంఘాల నాయకులు తమ సొంత ప్రయోజనాల కోసం క పనిచేస్తున్నారని, మాది జాతీయ సంఘం కాదు, మాది జాతీయ సంఘం అంటూ గొప్పలు చెప్పు కుంటున్న నాయకులు అధికారులకు తోత్తులుగా వ్యవహరిస్తున్నా రని, ఆయన దుయ్యబట్టారు. ఓ వైపు కార్మిక మరణంతో విషాదం నెలకొనగా జిఎం, ఇతర అధికారులు ముగ్గుల పోటీలతో తరిస్తున్నారని, కార్మికులకు పై వారికున్న చిత్తశుద్ధిని ఈ ఘటన తెలియజే స్తుంద న్నారు. ఇక ముందు ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు.

# ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఖబర్దార్

**మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించే స్థాయి నీకు లేదు**

**మంత్రి పొన్నం కు బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**డిమాండ్ చేస్తున్న యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మండ సుమన్ గౌడ్**

**మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండిస్తున్నాం**



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ డిసెంబర్20:ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఖబర్దార్. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించే స్థాయి నీకు లేదు మొట్టమొదటిసారి అసెంబ్లీలో అడుగు పెట్టిన వారికి ఏమి తెలుస్తుందని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల అసెంబ్లీ సాక్షిగా బహిరంగ క్షమాపణ చెప్పాలి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మండల సుమన్ గౌడ్ తో కలిసి ఈ రోజు హుస్నాబాద్ నియోజకవర్గం మండల కేంద్రంలో భీమదేవరపల్లి విలేకరులతో మాట్లాడుతూ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంపీల ఫోరం కన్వీనర్ గా వ్యవహరించిన పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషి%శీ%చి పొన్నం ప్రభాకర్ చూపించిన తెగువనుఆంధ్ర యం.పిల చేతిలో పెప్పర్ స్ప్రే దాడికి గురై తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించిన పొన్నం ప్రభాకర్ అన్నను అవహేళన చేస్తూ హుస్నాబాద్ ప్రజలఆశీస్సులతో శాసనసభ్యులుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అండ దండలతో అత్యంత ప్రాధాన్యత గల రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పొన్నం ప్రభాకర్ ఉద్దేశించి మొట్టమొదటిసారి అసెంబ్లీలో అడుగు పెట్టిన వారికి ఏమి తెలుస్తుందని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల అసెంబ్లీ సాక్షిగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తనను నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట్లో ముంచి తన రాజకీయ,వ్యాపార అవసరాల కోసం పార్టీలు మారిన గంగుల కమలాకర్ ను,టిఆర్ఎస్ నేత కేటీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో తోక టపాకాయతో పోల్చిన సంగతిని గుర్తు చేస్తున్నాం,నేను రాజీనామా చేస్తే తెలంగాణ వస్తుందా అని రాజీనామా చేయకుండా పదవిని కాపాడుకున్న గంగుల కమలాకర్ కు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సొంత పార్టీ అధిష్టానాన్ని సైతం ధిక్కరించి నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని హెలికాప్టర్ ను పెల్చేస్తామని ధైర్యంగా చెప్పిన పొన్నం ప్రభాకర్ గారికి ఎంత తేడా ఉందో ప్రజలందరికీ తెలుసని,బిజెపితో రహస్య ఒప్పందంతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి గెలుపొందిన గంగుల కమలాకర్ కు దమ్ముంటే తక్షణమే రాజీనామా చేసి ఎన్నికల్లోకి రావాలని, అప్పుడే పొన్నం ప్రభాకర్ ఉన్న సత్తా ఏమిటో తెలుస్తుందని తెలిపారు.

## కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 13వ వర్ధంతి విద్యార్థులకు అన్నదానం



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:భువనగిరి పట్టణ ప్రభుత్వ బీచ్ మెహాల్లా ఉన్నత పాఠశాల లో ప్రియతమ నేత తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖమాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి కుమారుడు శ్రీ కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని విద్యార్థులకు భోజనం వడ్డించి మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు వారి ఏకైక కుమారుడు ప్రతిక్ రెడ్డి మృతితో సర్వస్వాన్ని కోల్పోయి ఏకాకిగా అనేక రకాల మానసిక క్షోభ అనుభవించి రాష్ట్ర ప్రజలందరూ కూడా తన కుటుంబమే అని భావించి ప్రతి ఒక్క విద్యార్థిలో పేద ప్రజలలో తన కుమారున్ని చూసుకుంటూ తన కుమారుని పేరు మీద అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముఖ్యంగా విద్యార్థులకు విద్యాపరమైన అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సొంతంగా కళాశాలల భవనాలను పాఠశాలలకు ఆర్థిక సహాయాలు ఉన్నత విద్య అభ్యసించే పేద విద్యార్థులకు ముఖ్యంగా డాక్టర్ ఇంజనీరింగ్ లాంటి ప్రొఫెషనల్ విద్యను అభ్యసించే పేద మధ్యతరగతి విద్యార్థులను వేల మందిని ఆదుకున్న చరిత్ర వారి సొంతమని వారు ముందు ముందు ఇలాగే అనేక రకాల సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు ప్రతి రెడ్డి గారు మనందరి నుండి దూరం అవ్వడం చాలా బాధాకరమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ పచ్చళ్ల హేమలత జగన్మోహన్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ జువ్వాడి శ్రీధర్ డాకురి ప్రకాష్ గ్యాస్ చిన్న చుక్క స్వామి కాల్య నాగరాజు కాల్య స్వాతి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్ ప్రధాన కార్యదర్శి ఏడుమేకల మహేష్ బర్రె నరేందర్ కసార బోయిన సాయి దొంకన భాస్కర్ సిరికొండ శివకుమార్ ఉడుత కార్తీక్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేడి భాస్కర్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొనడం జరిగింది.

## డా.బి.ఆర్.అంబేద్కర్ ను అవమాన పరచిన అమిత్ షా క్షమాపణ చెప్పాలి.

### -ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రజినీకాంత్






జన సముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్) మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత పార్లమెంట్ లో అవహేళన చేస్తూ,అహంభావపూరిత వాక్యాలు చేసిన ,కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా వైఖరిని నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లా ఎస్సి సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ పాలాభిషేకం మరియు పూలమాల వేసి అమిత్ షా యొక్క దిష్టి బొమ్మని దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రజినీకాంత్ మాట్లాడుతూ పార్లమెంట్ లో హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగం ద్వారా హక్కుల పొందుతున్న ప్రతి భారతీయ పౌరునికి తక్షణమే క్షమాపణ చెప్పాలని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగమే లేకుంటే నీకు హోం మంత్రి పదవి ఎక్కడిదని అన్నారు. మణిపూర్ రాష్ట్రం అల్లర్లతో అట్టుడికి పోతూ ప్రాణం నష్టం జరుగుతుంటే చోద్యం చూస్తూ అల్లర్లను ఆపలేని చేతగాని హోం మంత్రి అమిత్ షా మరియు బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతగాని పరిపాలనకు నిదర్శనం అని అన్నారు బడుగు బలహీన వర్గాల ప్రజలకు అంబేద్కర్ వారసులను చిచ్చులు పెట్టి రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారన్నారు. భారత రాజ్యాంగం పట్ల ఏ మాత్రం గౌరవం లేకుండా బాబాసాహెబ్ అంబే ద్కర్ అగౌరవపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు భారత రాజ్యాంగాన్ని పట్టుకొని దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కమాండ్ల వీరన్న,దళితరత్న దైద భద్రయ్య, కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆమెర మోహన్ రావు, సీనియర్ నాయకులు మలిశెట్టి వేణు,తుకారం నాయక్,బాదే వీరభద్రం, లక్ష్మణ్ నాయక్,యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్, డోర్నకల్ నియోజ కవర్గ ఉపాధ్యక్షులు జాటోత్ లక్ష్మణ్ నాయక్,రేకుల తండ గ్రామ అధ్యక్షులు లాలా నాయక్, నారాయణపురం గ్రామ అధ్యక్షులు రమేష్ నాయక్,కంచర్ల గూడెం గ్రామ అధ్యక్షులు బాలు నాయక్, ధర్మకర్త వెంపటి శీను,డి. ధర్మకర్త చిన్న గణేష్, నాగేశ్వరావు,దైద వీరయ్య,జక్కుల నాగన్న, నూకల నాగన్న,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో ఉచిత పశు వైద్య శిబిరాల నిర్వహణ

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.20,నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని కనుముకుల,దంతూర్,వంక మామిడి గ్రామాలలో శుక్రవారం రోజున ఉచిత పశువైద్య శిబిరాలను ఆ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పశువులకు గర్భకోశ చికిత్సలు చేశారు.దూడలకు నట్టల నివారణ మందు వేశారు.అనంతరం ఉత్తమ దూడల పోటీలను నిర్వహించి,బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా పశుగణాభివృద్ధి ఈ.వో డాక్టర్ రాజశేఖర్ తో పాటు పలువురు వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.శిబిరాలకు రైతులు,పాడి రైతులు పశువులను,దూడలను తీసుకువచ్చారు.




## పారిశుద్ధ పనులు నిరంతరం సాగాలి

జనసముద్రం న్యూస్ జైపూర్: జైపూర్ మండలంలోని ఇందారం రామారావు పేట గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు శుక్రవారం రోజున పరిశీలించారు మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ పనులను ప్రతిరోజు నిర్వహించాలని చెత్త సేకరించేటప్పుడు తడి చెత్త వేరుగా పొడి చెత్త వేరుగా సేకరించాలని గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ సర్వేను పరిశీలించి సర్వే సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు ప్రతిరోజు 50 ఇండ్లకు తగ్గకుండా సర్వేను పూర్తి చేసి సకాలంలో పూర్తి చేయాలన్నారు అలాగే గ్రామాల్లో ఇంటి పన్నులను వసూలు చేసి ఎప్పటికప్పుడు చలానా ద్వారా గ్రామపంచాయతీ సాధారణనిదికి జమ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## నూతన పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి

### - టాప్రా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్





(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి //డిసెంబర్ 20 హుజురాబాద్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షనర్లకు నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు కనీసము పిఆర్సి నివేదికను తెప్పించుకొని నూతన పి ఆర్ సి ని ప్రకటించకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడం పట్ల పెన్షనర్స్ ఆందోళన చెందుతున్నారని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ గౌరవాధ్యక్షులు కట్ట నాగ భూషణ చారి ఒక ప్రకటనలో తమ ఆవేదనను వ్యక్తం చేశారు వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకొని ఏమాత్రం ఆలస్యం చేయకుండా నూతన పి ఆర్ సి ని ప్రకటించి జూలై 2023 నుండి అమలుపరుస్తూ ఏరియర్స్ ఏక మొత్తంలో నగదు రూపంగా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అదేవిధంగా జనవరి 2023 నుండి జూలై 2024 వరకు పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులతో పాటు అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు..




## సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి అమరుడు కామ్రేడ్ వినోద్ మిశ్రా 26వ వర్ధంతి సభ

ఖానాపూర్ నియోజకవర్గ డిసెంబర్ 20 జన సముద్రం న్యూస్.

ఖానాపూర్ నియోజకవర్గంలోని నిర్మల్ జిల్లా పెంబి మండల కేంద్రంలో శుక్రవారం రోజున వినోద్ మిశ్రా విప్లవ జోహార్లు అర్పిస్తూ ఈ సభలో ఎండి కాజా మహిమ ఉద్దీన్ సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని మాట్లాడారు దేశంలో దేశవ్యాప్తంగా పార్టీకి పనిచేసిన నాయకులు వినోద్ కుమార్ రెడ్డి కామ్రేడ్ వినోద్ కుమార్ చూపిన బాటలో పార్టీ శ్రేణులు ప్రజలు నడవాలని ఈ దేశంలో కష్టజీవులకు శ్రమ చేసిన శ్రమకు ఫలితం రావాలని ప్రజలు రోజువారి ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అలాగే పెంబి మండల ప్రాంతంలోని పోడు చేసుకుంటున్న రైతాంగం అనేక సంవత్సరాలు నుండి వాళ్లు పంటలు పండించుకున్నప్పటికీ వాళ్లకు ప్రభుత్వం పట్టా భూషణ్ పాస్బుక్కులు ఇవ్వాలని అదేవిధంగా ఫుల్లు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అలాగే రైతు కూలీలకు రైతుబంధు రైతు రుణాలు ఉన్నవాటిని మాఫీ చేయాలని కొత్త రుణాలు ఇవ్వాలని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం అలాగే పేదలకు ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్లో నిర్మించి ఇవ్వాలని రేషన్ కార్డులు ఇవ్వాలని తదితర ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని చెప్పి డిమాండ్ చేయడం జరిగింది ఈ సభకు మంచి కంటి లక్ష్మణ్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నిర్మల్ జిల్లా కార్యదర్శి అధ్యక్షత వహించారు అదేవిధంగా మంచిర్యాల జిల్లా కార్యదర్శి లక్ష్మీకాంతం అలాగే జిల్లా కమిటీ నాయకులు వెంకటేష్ రైతు కూలీ సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు చెన్నూరి రాజేష్ జిల్లా నాయకులు అందే నరసయ్య మెలసంగా నాయకురాలు మంచికంటే నరసయ్య పూల రవి గోధురి రవి తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# టీఎన్జీవో సభ్యత్వ నమోదు



జనసముద్రం న్యూస్ జైపూర్:
తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం మందమర్రి యూనిట్ సభ్యత్వ నమోదు జైపూర్ మండలంలో చేపట్టారు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీపతి బాపురావు మాట్లాడుతూ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆదేశాల మేరకు మందమర్రియూనిట్ లో గల జైపూర్ మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘంలో సభ్యత్వం ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్ సెక్రటరీ సతీష్ జైపూర్ మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ ఉద్యోగులు అగ్రికల్చర్ టౌన్ ప్లానింగ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు

# గణిత దినోత్సవ వేడుకలు



జనసముద్రం న్యూస్ భీమారం:
భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 20 గణితదినోత్సవపురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ రంగోలి గణిత ప్రతిభ పరీక్షలు నిర్వహించారు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడుతాయి అని తెలిపారు గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ చేసిన అపారమైన కృషిని ఉపాధ్యాయులు కొనియాడారు
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావుబూరుగుపల్లిపాఠశాలప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ జాడి జనార్ధన్ గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్ లక్ష్మీ తులసి పాల్గొన్నారు

# భజన మండలి స్వర్ణోత్సవాలకు ఎమ్మెల్యే కుంభంకు ఆహ్వాన పత్రిక అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి స్థానిక పాండురంగ స్వామి భజన మండలి స్వర్ణోత్సవాలకు రావాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శుక్రవారం రోజున భజన మండలి స్వర్ణోత్సవ నిర్వహణ కమిటీ ఆహ్వాన పత్రికను అందజేశారు.వచ్చేనెల 4,5,6తేదీలలోభజనమండలిస్వర్ణోత్సవాలుజరగనున్నందున ఈ స్వర్ణోత్సవాల కు ఎమ్మెల్యేను ఆహ్వానించేందుకు శుక్రవారం ఎమ్మెల్యే నివాస గృహానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు పుష్పగుచ్చం అందజేసి,శాలువాతో సత్క రించి,స్వర్ణోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి,తప్పక రావాలని కోరారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు భారత నవ కుమార్,మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్,శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి భోగ స్వామి,భజన మండలి అధ్యక్షుడు చక్రాల నరసింహతో పాటు భజన మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో స్పీకర్ పై పత్రాలను విసరడం బి ఆర్ ఎస్ నిజస్వరూపం బయటపడింది



ఖానాపూర్ నియోజకవర్గం,
డిసెంబర్ 20,(జనసముద్రం న్యూస్):
అసెంబ్లీలో స్పీకర్ పై పత్రాలను విసరడం ద్వారా ప్రతి పక్షా పార్టీ నాయకుల నిజాం స్వరూపం బయటపడింది. శుక్రవారం శాసనసభ మీడియా పాయింట్ లో ఎమ్మెల్యే వెడ్మా భోజ్జు పటేల్ పైర రాచరికం పోకూడతో మాట్లాడుతున్న హరీష్ రావు, కౌశిక్ రెడ్డి లపై ఒక దళిత స్పీకర్ పై పేపర్లు విస్తడం ద్వారా వల్ల నిజం స్వరూపం నిరూపించబడ్డదన్నారు. కాబట్టి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్ట పరిధిలో కఠినంగా శిక్షించాలని కోరారు

# .అడ్డదారిలో దొడ్డు బియ్యం సరఫరా పట్టుకున్న పోలీసులు.
## పిడిఎస్ 11.5 క్వింటల్ల రేషన్ బియ్యం సీజ్



జనసముద్రం న్యూస్ గాంధారి డిసెంబర్ 20
ప్రభుత్వము పేదలకు ఇస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వచేసి ఇతర రాష్ట్రాలకు అమ్ముతున్న వారిపై గాంధారి
సబ్ ఇన్స్పెక్టర్ బి.ఆంజనేయులు నిఘా పెంచి పోతంగల్ కలాన్ కమాన్ ముందు ఆకస్మిక తనిఖీలు చేస్తుండగా బాన్సువాడకు చెందిన అబ్దుల్ రహీం శుక్రవారం రోజు ఉదయం బొలెరో వాహనంలో 11:30 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ బియ్యం బొలెరో వాహనం నెంబర్ టీఎస్ 17 U 0993 గల దానిలో అక్రమంగా తరలిస్తుండగా గాంధారి ఎస్ఐ అంజనేయులు పట్టుకుని బొలెరో వాహనాన్ని దానిలో ఉన్న పీడీఎస్ రేషన్ బియ్యం ని మరియు బొలెరో వాహనాన్ని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి కేసు నమోదు చేసి, సంబంధిత అధికారులకు పీడీఎస్ రేషన్ బియ్యం అప్పగించినారు,
ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలో ఎవరైనా ప్రభుత్వం ఇచ్చిన ఉచిత బియ్యాన్ని అక్రమంగా తరలించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మరియు మండలంలో అసాంఘిక చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలుతీసుకుంటామనిఎస్సైఆంజనేయులుహెచ్చరించారు

# సుబ్రహ్మణ్యం లెప్రసీ కాలనీలో ఘనంగా బేతెస్ద చర్చ్ ఏడవ వార్షికోత్సవ వేడుకలు





యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.20,నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రంలో పీర్ల గుట్ట వద్ద ఉన్నటువంటి సుబ్రహ్మణ్యం లెప్రసీ కాలనీ బేతెస్ద చర్చ్7వ వార్షికోత్సవం చర్చి పాస్టర్ నవీన్ కుమార్ & కాలనీ ప్రెసిడెంట్ యెల్లమ్మ ఆధ్వర్యంలో క్రిస్టమస్ 7వ వార్షికోత్సవం సెలబ్రెషన్ సుబ్రహ్మణ్యం లెప్రసీ కాలనీలో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఆమ్వెస్‌స్లాప్-టిస్ రాష్ట్ర అధ్యక్షుడు, యం.రమేష్,యన్.పెంటయ్య,యండి.ఆజీజ.ఆర్.రాముల ు,జి.యెల్లయ్య,ఎలం గమల్లు,డేవిడ్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి అమరుడు కామ్రేడ్ వినోద్ మిశ్రా 26వ వర్ధంతి సభ





ఖానాపూర్ నియోజకవర్గం
డిసెంబర్ 20 జనసముద్రం న్యూస్.
ఖానాపూర్ నియోజకవర్గంలోని నిర్మల్ జిల్లా పెంబి మండల కేంద్రంలో శుక్రవారం రోజున వినోద్ మిశ్రా విప్లవ జోహార్లు అర్పిస్తూ ఈ సభలో ఎండి కాజా మహిమ ఉద్దీన్ సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని మాట్లాడారు దేశంలో దేశవ్యాప్తంగా పార్టీకి పనిచేసిన నాయకులు వినోద్ కుమార్ రెడ్డి కామ్రేడ్ వినోద్ కుమార్ చూపిన బాటలో పార్టీ శ్రేణులు ప్రజలు నడవాలని ఈ దేశంలో కష్టజీవులకు శ్రమ చేసిన శ్రమకు ఫలితం రావాలని ప్రజలు రోజువారి ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అలాగే పెంబి మండల ప్రాంతంలోని పోడు చేసుకుంటున్న రైతాంగం అనేక సంవత్సరాలు నుండి వాళ్లు పంటలు పండించుకున్నప్పటికీ వాళ్లకు ప్రభుత్వం పట్టా భూషణ్ పాస్బుక్కులు ఇవ్వాలని అదేవిధంగా ఫుల్లు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అలాగే రైతు కూలీలకు రైతుబంధు రైతు రుణాలు ఉన్నవాటిని మాఫీ చేయాలని కొత్త రుణాలు ఇవ్వాలని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం అలాగే పేదలకు ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్లో నిర్మించి ఇవ్వాలని రేషన్ కార్డులు ఇవ్వాలని తదితర ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని చెప్పి డిమాండ్ చేయడం జరిగింది
ఈ సభకు మంచి కంటి లక్ష్మణ్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నిర్మల్ జిల్లా కార్యదర్శి అధ్యక్షత వహించారు అదేవిధంగా మంచిర్యాల జిల్లా కార్యదర్శి లక్ష్మీకాంతం అలాగే జిల్లా కమిటీ నాయకులు వెంకటేష్ రైతు కూలీ సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు చెన్నూరి రాజేష్ జిల్లా నాయకులుఅందేనరసయ్యమెలసంగా నాయకురాలు మంచికంటే నరసయ్య పూల రవి గోధురి రవి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్జిల్లా కేంద్రం.డా బిఆర్ అంబేద్కర్ ని కించపరిచిన అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలి
## పింప్రాల రాందాసు టీపీసీసీ ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 20
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కోర్టు ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద పార్లమెంట్లో డా,,బి.ఆర్ అంబేద్కర్ ని కించపరిచిన అమిత్ షా మాటలు వ్యతిరేకిస్తూ.. టిపిసిసి ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింప్రాల రాందాసు అద్వర్యంలో నిరసన చేయడం జరిగింది.
ఈకార్యక్రమంలోపింప్రాల రాందాసు మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కించపరిస్తే భారతదేశంలో నివసిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన, వర్గాలను కించపరచినట్టే మతమెక్కిన కళ్ళతో మదంతో మాట్లాడుతున్న అమిత్ షా వెంటనే బహిరంగంగా డా,, బి.ఆర్ అంబేద్కర్ కి పార్లమెంటు ఎదుట బహిరంగంగా క్షమాపణ చెప్పాలి లేని యెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళితులు, బహుజనలు, మహాజనలు, రాష్ట్రంలో జిల్లాలో మండలాలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడం జరుగుతుంది నిమ్న జాతి ప్రజలందరూ డా,, బి.ఆర్ అంబేద్కర్ ని దేవునిగా కొలుస్తుంటే అది చూసి ఓర్వలేక ఇటువంటి మాటలు మాట్లాడుతున్నాడు కేంద్రంలో మంత్రి హోదాలో ఉన్నటువంటి అమిత్ ఇటువంటి మాటలు వెనకకు తీసుకోవాలి అని మాట్లాడం జరిగింది...
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు
కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు పడిశాల వెంకన్న షాకుల అజయ్, మొగ్గ వెంకటేష్, నాయకులు, అజయ్,సోమన్న, రమణ, అభి, విజయ్, తడితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ముందడుగు - సైకాలజిస్ట్ డా:అశోక్ పరికిపండ్ల





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 20
మహబూబాబాద్ జిల్లా పరిధిలో 10వ తరగతి విద్యార్థులకై జిల్లా వ్యాప్తమూడు నెలల ప్రేరణ కార్యక్రమ ప్రారంభం విద్యతోనే ముందడుగు సాధ్యమని, విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని విద్యార్థులు ఇటువంటిప్రేరణకార్యక్రమాలనుసద్వినియోగపరుచుకోవాలని సైకాలజిస్ట్ డా:అశోక్ అన్నారు.
శుక్రవారం నాడు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సహకారంతో ముత్యాలమ్మగూడెంఆశ్రమపాఠశాలలో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమన్ని డా:డేవిడ్ తో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఫలితాలను పెంపొందించుట కొరకు ఉచితంగా ప్రేరణ సదస్సులు నిర్వహించనున్నామని, విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ డేవిడ్. వి .ఎలియా మాట్లాడుతూ విద్యార్థులు సమస్యలు వచ్చినపుడు 1098 కి ఫోన్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 20
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం రామచంద్రపురం ఉమ్మడి గ్రామపంచాయతీ నందు మాజీ ఎంపీటీసీ గుగులోత్ మంగీలాల్ మరియు మాజీ ఉప సర్పంచ్ తొట్టి కృష్ణ ఆధ్వర్యంలో శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ సౌజన్యంతో రామచంద్రపురం గ్రామపంచాయతీ నందు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యూరు సురేష్, సెక్రటరీ, మేనేజింగ్ డైరెక్టర్ ధరావత్ రెడ్డి నాయక్, స్పెషల్ అధికారి అఖిల, పంచాయతీ సెక్రెటరీ రామస్వామి, ఎమ్ ఎల్ హెచ్ పి డాక్టర్ మాలోత్ హర్జిత్ నాయక్ పాల్గొన్నారు. ఈ మెగా ఉచిత మెడికల్ క్యాంపు ను ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్, డాక్టర్ వీరన్న దంత వైద్యశాల, మెగామాటిక్స్ డయాగ్నొస్టిక్ యజమాన్యాలకు ధన్యవాదాలు. రామచంద్రాపురం ఉమ్మడి గ్రామపంచాయతీ 300 మంది ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారు, అదేవిధంగా మిగతా నొప్పులకు, వ్యాధులకు 180 మంది చూపించి మందులు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు 100 మంది పరీక్షలు చేయించి మందులు తీసుకొని క్యాంపు నిర్వహించిన హాస్పటల్ వారికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.
రామచంద్రపురం గ్రామపంచాయతీ నందు ఉచిత మెగా మెడికల్ వైద్య శిబిరంలో స్పెషల్ ఆఫీసర్ అఖిల, ఎమ్ఎల్హెచ్పి డాక్టర్ హర్జిత్ నాయక్ మాలోత్, శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ నేత్ర వైద్య సహాయకులు అంగోత్ అఖిల్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ రామస్వామి, బిగ్ టివి ప్రతినిధులు యశ్వంత్, వీరేందర్, నరసింహారావు, శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజర్ బాలు నాయక్, పిఆర్ఓ భూక్యా మోహన్ నాయక్, క్యాంపు కోఆర్డినేటర్ వాంకుడోత్ రమేష్ పవర్, రాజశేఖర్, దంత వైద్యశాల డాక్టర్ వీరన్న, పిఆర్ఓ కందిపటి సతీష్, మెగా మాట్రిక్స్ డాక్టర్ బి.చందర్, నవీన్ నాయక్, యశ్వంత్, ఎంపీటీసీ గట్ల లక్ష్మి గణేష్, రాంచంద్రపురం గ్రామ ఏఎన్ఎమ్ సుజాత, భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్స్ అన్నపూర్ణ, కౌసల్య, అంజమ్మ, సాల్లీ, భద్రమ్మ, ఈసం అనసూర్య, కారోబార్, బయ్యారం మండలం రామచంద్రపురం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి ఉచిత మెగా మెడికల్ క్యాంపును విజయవంతం చేశారు.

# డిండిలో బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుల ఎన్నిక



జనసముద్రం డిసెంబర్ 20: డిండి :
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో ఉన్నటువంటి 140,141,142,143 గల నాలుగు పోలింగ్ బూత్ లకు గాను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బూత్ కమిటీల అధ్యక్ష ఎన్నిక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ పాల్గొని ఎన్నికకార్యక్రమాన్నినిర్వహించారు.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లాలూ నాయక్ మాట్లాడుతూ నాలుగు పోలింగ్ బూతులకు కమిటీ అధ్యక్షులుగా మాదమోని అమృత్,కటికర్ల అంజి,బాధమోని సాయి గౌడ్,నరేష్ లు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.డిండి గ్రామంలో 1200 సభ్యత్వం చేసినందుకుగాను పార్టీ శ్రేణులు,కార్యకర్తలను లాలునాయక్ అభినందించారు.ప్రపంచంలో అతి పెద్ద రాజకీయపార్టీ ఐన బీజేపీలో ప్రజలు, రైతుకూలీలు,యువకులు అధిక సంఖ్యలో చేరాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఏటి కృష్ణ,ఎలకుర్తి రమేష్,సింకారు సైదా,ఎలకుర్తి సంతోష్,గాయాలరాఘవేందర్,దండేట్కార్ శ్రీను,నోముల సాయి,రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అధికారుల్లారా..మూడో లైన్ సరే.. ప్రత్యామ్నాయ మార్గం ఏదీ..?

- రైల్వే లైన్ కు అటుఇటు రాకపోకలు ఎలా...?
- అండర్ బ్రిడ్జ్, లాస్ట్ గేట్ మూస్తే జనానికి చుక్కలే,
- ముంచుకొస్తున్న మూడోలైన్ ముప్పు,
- కురవి రైల్వేగేట్ తెరవడంతోపాటు ప్రత్యామ్నాయ మార్గాలు చూడాల్సిందే.
- శంతన్ రామరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.




మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 20

మహాబూబాబాద్. పట్టణ పరిధిలో మూడో రైల్వే లైన్ సరే ప్రజలు అటుఇటు వెళ్ళడానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేస్తున్నారా..? అని కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు మహబూబాబాద్ రైల్వే అధికారులను ప్రశ్నించారు. జిల్లాగా రూపాంతరం చెందిన మానుకోటలో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. మానుకోటను రెండుగా చీలుస్తున్న రైల్వే లైన్ దాటడానికి అండర్ బ్రిడ్జి, లాస్ట్ గేట్ మాత్రమే ఉన్నాయన్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి ఊరికి దూరంగా ఉండడంతో ఉన్నా లేనట్టే అన్నారు. కొద్ది నెలల క్రింద లాస్ట్ గేటు, అండర్ బ్రిడ్జిలు మరమ్మతులు జరిగినప్పుడు కొత్తబజార్ పాతబజార్ రాకపోకలకు జనాలు పడ్డ ఇక్కట్లు మామూలుగా లేవన్నారు. మానుకోటలో ఉన్న లక్ష జనాభతో పాటు నిత్యం వివిధ అవసరాల నిమిత్తం ఇంకో లక్షమంది జనం మానుకోటకు రావడమో.. ఈ ప్రాంతం గుండా రాకపోకలు సాగించడమో చేస్తున్నారన్నారు. రైల్వే విషయంలో ఇన్ని సమస్యలు ఉన్నా గత పాలకులు మొద్దునిద్రపోయారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రైల్వే పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి యాభై ఏడు కోట్ల నిధులు విడుదలైతే వాటిని ఉపయోగించుకోలేని అసమర్థత గత పాలకులదని ఎద్దేవా చేశారు. ఇప్పుడు మూడోలైన్ ముప్పు ముంచుకొస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. రైల్వేస్టేషన్ విస్తరణ, మౌళిక సదుపాయాల కల్పనతో లాస్ట్ గెట్ బంద్ చేసినా, అండర్ బ్రిడ్జ్ బంద్ చేసినా... ప్రజలు తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం ప్రాణాపాయ స్థితిల్లో ఉన్న వారు హాస్పిటల్ కు వెళ్లాలన్నా, అంబులెన్స్ లు వెళ్లాలన్నా పెద్ద సమస్యే అని అన్నారు. లాస్ట్ గేట్ దగ్గర ఓ పదినిమిషాలు గేట్ వేసి ఉంటేనే వందల వాహనాలు నిలిచిపోతాయని అన్నారు.

ఈ విషయంలో కురవి రైల్వే గేటు తెరిస్తే కొంత ఉపశమనం ఉంటుందన్నారు. ఏది ఏమైనా మూడో రైల్వే లైను, స్టేషన్ విస్తరణ పనులు జరిగినన్ని రోజులూమానుకోట ప్రజలు నరకాన్ని చవిచూస్తారని అన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులూ, కేంద్ర ప్రభుత్వం సత్వరమే ప్రత్యామ్నాయ మార్గాలు చూడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

ఇంకా ఈకార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు సూర్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ కమ్మగాని కృష్ణమూర్తి, కొండి సాయికిరణ్ నేత, అక్తర్, రమేష్, రుద్ర, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విస్తృతంగా పర్యటించిన, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్







- ఇందిరమ్మ ఇండ్ల సర్వే, పాఠశాలలు,వసతి గృహాలు ప్రథమ ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు,
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 20

మహబూబాబాద్ జిల్లా పరిధిలో
పాఠశాలలు, వసతి గృహాలు, మోడల్ స్కూల్స్, కలవల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం, ఇందిరమ్మ ఇండ్ల సర్వే కేసముద్రం మండలం, పెనుగొండ, బోడమచ్చతండలలో,లనుఆకస్మికతనిఖీలునిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేనుక్షేత్రస్థాయిలోపక్కాగానిర్వహించాలని అన్నారు, కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టిక మందుల స్టాక్ వివరాలు ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ప్రతి రోజు షెడ్యూలు ప్రకారము వైద్య పరీక్షలు, శిబిరాలు నిర్వహించిమందులుపంపిణీచేయాలనిసూచించారు, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలన్నారు,

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తున్న కిచెన్ గదిని స్వయంగా సందర్శించారు, పిల్లలకు నాణ్యమైన రుచికర భోజనం అందించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించదని తెలిపారు, తరగతి గదులలో పిల్లలతో మాట్లాడుతూ చదువుపై ఆసక్తితో ఉండాలని కేవలం విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చుఅనివిద్యార్థినీవిద్యార్థులకుసూచించారు, పాఠశాలఆవరణంలోని పరిసరాలను పరిశీలించారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలని విద్యా, సానిటేషన్ వైద్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు,

ప్రత్యేక అధికారులు సైతం క్షేత్రస్థాయిలో వసతి గృహాలు తనిఖీ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు,

ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ రెడ్డి, సంబధిత శాఖల అధికారులు ఉన్నారు.




# ఆటో డ్రైవర్ల అరెస్ట్

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం
డిసెంబర్ 21 మెదక్ జిల్లా

చిన్న శంకరం పేట మండల ఆటో డ్రైవర్లను స్థానిక పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆటో డ్రైవర్ల డిమాండ్ ను పరిష్కరించాలని శుక్రవారం తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం వెళుతుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని వారు కోరారు




# పోలీస్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకముగా కలిసిన హెచ్ సి పోలోజు సోమేశ్వర్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 20

మహబుబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి తో ఉద్యోగం పట్ల మరింత బాధ్యత పెరుగుతుందని తెలియజేశారు. ఇదేవిధంగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ సర్వీస్ లో మరిన్ని పదోన్నతులు పొందుతూ జిల్లాకు మరియు వ్యక్తిగతంగామంచిపేరుతెచ్చుకోవాలనిఎస్పీఆకాంక్షించారు

# కంటి ఆసుత్రులను తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రమీలరావ్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్.20

మహబూబబాద్ జిల్లా పట్టణ పరిధిలో స్థానిక మహాలక్ష్మి కంటి ఆసుపత్రి మరియు సూర్య కంటి ఆసుపత్రులను డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ ప్రమీలరావ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా అధికారి గ్రీవెన్స్ సంబంధించిన నాలుగు కేసుల చికిత్సల వివరాలను అడిగి తెలుసుకుని వారి యొక్క కంటికి సంబంధించిన చూపు మరియు అంశములపై అడిగి తెలుసుకున్నారు అలాగే ఆస్పత్రి రికార్డులను సమర్పించాలని కోరారు. ఏవైతే నాలుగు కేసుల యొక్క వివరాలు వాటిని పరీక్షించుటకు వారి యొక్క కాన్సెంట్ఫాములను ఆపరేషన్ సర్టిఫిట్ లను సమర్పించాలని తెలిపారు. అలాగే ఆసుపత్రిని శుభ్రంగా ఉంచాలని శానిటేషన్ బాగా ఉండాలని వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని అలాగే బెడ్స్ పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్ సర్టిఫికెట్స్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్స్ అన్ని జిరాక్స్ కాపీలను ఆఫీస్ కు ఇవ్వాలని కోరారు.



ఈ తనిఖీ లో సబ్ యూనిట్ ఆఫీసర్ వద్దే బోయిన శ్రీనివాస్ హెల్త్ ఎడ్యుకేటర్ గీత,డాక్టర్ సుధీర్ కుమార్ మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పిల్లి గోవర్ధన్ పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలని ప్రారంభించిన సెయింట్ థామస్ హైస్కూల్ రెవరెండ్ ఫాదర్ సాజి బాబు!

## (ఆకర్షణీయంగా ఏసుప్రభు పుట్టిన విధానం, క్రిస్మస్ చెట్టుని తయారుచేసిన విద్యార్థినీ విద్యార్థులు)






మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 20: ప్రతినిధి

140 డివిజన్ పరిదిలో ఉన్న సెయింట్ థామస్ హైస్కూల్ ప్రిన్సిపల్ రెవరెంట్ ఫాదర్ సాజి బాబు ఆధ్వర్యంలో నేడు ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులనీ నాలుగు విభాగాలుగా విభజించి అందులోనీ ఒక్కొక్క విభాగానికి ఎరుపు, నీలం, ఆకుపచ్చ, పసుపు వర్ణాల దుస్తులు ధరింప చేసి విద్యార్థిని విద్యార్థులని చిన్ననాటి ఏసుప్రభువు ఏ విధంగా సుందరంగా ఆకర్షనీయంగా ఉండిన ప్రతిమని స్కూల్ యొక్క విద్యార్థిని, విద్యార్థుల అలంకరణ ఆ విధంగా కొట్టి వచ్చిందన ఫాదర్ తెలియజేశారు. అదేవిధంగా ఏడవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు ఏసుప్రభు పుట్టిన స్థలమైన బెత్లెహేములో ఒక గొర్రెకాపరి స్థలం యొక్క అందమైన జనన ప్రతిమలని మరియు తల్లిదండ్రులతో పాటు గొర్రెలు, స్థానికుల ఆనందదాయకమైన ఏసుప్రభు జననాన్ని వీక్షిస్తున్న తీరు అంతేకాకుండా క్రిస్మస్ ట్రీ యొక్క సుందర అలంకరణ బహుబాగుగా అలంకరించిన విద్యార్థుల యొక్క శ్రమ చాలా సంతోషకరంతో పాటు ప్రతి ఒక్కరికి కంటికి అద్దంలా ఇది నిజమైన ఏసుప్రభు జన్మస్థానంఘు ఉన్నదని అంతేకాకుండా నేడు క్రిస్మస్ వేడుకలలో భాగంగా వాటిని ప్రదర్శించటం చాలా ఆనందంగా ఉందని స్కూల్ టీచర్లు, సిబ్బందితో పాటు ఫాదర్ ప్రశంసల్ని కురిపించారు.

# అన్నదాన ట్రస్టుకు విరాళం అందజేత



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండిలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటుకు ఎల్లబోతారం గ్రామానికి చెందిన చల్ల కవిత – చంద్రా రెడ్డి వారి కుమారుడు చల్ల శివారెడ్డి 18,116/– రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్పస్వామి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, ఎలిగేటి రాములు, మునిగాల సుధాకర్, బొద్దుల వెంకన్న, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పిట్టల సురేశ్, పిల్లి సాయిచందు మరియు స్వాములు ఉన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram